రైతు బజార్‌లలో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లలో కూరగాయల ధరల వివరాలు టమాటా రూ.35, వంకాయ రూ.23, బెండ రూ.45, పచ్చిమిర్చి రూ.45, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.26, కాలిఫ్లవర్ రూ.18, క్యాబేజీ రూ.11, క్యారెట్ రూ.41, దొండ రూ.23, ఆలుగడ్డ రూ.23, ఉల్లిగడ్డ రూ.20, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.13, సొరకాయ రూ.11, పొట్లకాయ రూ.13, అరటి కాయ రూ.11, చిక్కుడుకాయ రూ.55, చామగడ్డ రూ.23, మునగ రూ.18, కందగడ్డ రూ.45, బీట్‌రూట్ రూ.23, కీర రూ.18, బీన్స్ రూ.55, క్యాప్సికమ్ రూ.45. ఈ ధరలు ఆదివారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

ఘనంగా గాయత్రీ యజ్ఞం


హోమం నిర్వహిస్తున్న సంఘం నేతలు

మన్సూరాబాద్: శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని మన్సూరాబాద్ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మన్సూరాబాద్ శ్రీరామ్‌నగర్ కాలనీలోని సాయిబాబా దేవాలయంలో శనివారం గాయత్రీ హోమం, యజ్ఞోపవీత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గంజి సత్తయ్య, సంఘం గౌరవ అధ్యక్షుడు గంజి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గజం సత్యనారాయణ, రుద్ర లక్ష్మినర్సింహ, సుధాకర్, సీతా వెంకటేశం, మారం నర్సింహా పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను గౌరవించాలి


రక్షణ కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్

హస్తినాపురం: కాలనీ, బస్తీలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని అనుపమానగర్‌కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జీహెచ్‌ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రజలందరూ తడిపొడి చెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోలలోనే వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మూసీ పరీవాహక వాసులు అప్రమత్తంగా ఉండాలి



చాదర్‌ఘాట్: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హిమాయత్‌సాగర్ గేట్లు మరిన్ని తెరిచే అవకాశం ఉన్నందున మూసీ పరీవాహక ప్రాంతాలవాసులు అప్రమత్తంగా ఉండాలని మలక్‌పేట సర్కిల్–6 డీసీ అలీ పేర్కొన్నారు. శనివారం ఆయన ఓల్డ్‌మలక్‌పేట మూసీ పరిసర ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. వరదల సమస్య ఉంటే వెంటనే హైడ్రా, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారలకు ఫిర్యాదు చేయాలన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



మన్సూరాబాద్: యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఎల్‌బీనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, సాయిరామ్, రాముయాదవ్, మనోజ్‌కుమార్, ఇర్ఫాన్, అనిల్‌కుమార్, రాజేష్, వాజీద్, శ్రీనివాస్, రమన, రాజేశ్ పాల్గొన్నారు.

ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టిన కారు

సంతోష్‌నగర్: ఆగి ఉన్న వాహనాన్ని కారు ఢీకొన్న ఘటన కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ కే సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. పిసల్‌బండ ఎస్‌బీఐ సమీపంలో శనివారం బొలెరో పిక్ ఆప్ వాహనం మరమ్మతులకు గురి కావడంతో రోడ్డుపై ఆపి టైరు మారుస్తున్నాడు. అదే సమయంలో అటుగా వచ్చిన ఓ కారు బొలెరోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న కంచన్‌బాగ్ పోలీసులు చాంద్రాయణగుట్ట ట్రాఫిక్ పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని కారును తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ఆత్మీయ రక్ష

తోబుట్టువుల అనుబంధానికి ప్రతీకైన రాఖీ పండగను ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించుకున్నారు. అన్నదమ్ములకు అక్కా చెల్లెలు రాఖీలు కట్టారు. సుదూర ప్రాంతాల్లో ఉన్న మహిళలు, యువతులు తమ అన్న తమ్ముల కోసం వచ్చి రాఖీలు కట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ మంత్రిప్రగడ హన్మంతరావుకు ఆయన సోదరీమణులు విజయలక్ష్మి, పద్మ చంపాపేటలోని తన నివాసంలో రాఖీలు కట్టారు.

– ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


మలక్‌పేట మార్కెట్ ఎస్‌జీఎస్‌కు రాఖీ కడుతున్న మహిళా ఉద్యోగులు


మార్కెట్ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న సోదరి


మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డికి రాఖీ కడుతున్న సోదరి


కలెక్టర్ హన్మంతరావుకు రాఖీ కడుతున్న సోదరి విజయలక్ష్మి


మన్సూరాబాద్‌లో బీఆర్‌ఎస్ యువనేత జక్కిడి రఘువీర్‌రెడ్డికి రాఖీ కడుతున్న సోదరీమణులు


టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తాకు రాఖీ కడుతున్న సోదరీమణులు


ఢిల్లీలో జరిగిన రాఖీ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో మలక్‌పేట అంధ పాఠశాల విద్యార్థినులు


కొత్తపేటలో కార్పొరేటర్ పవన్‌కుమార్‌కు రాఖీ కడుతున్న డివిజన్ మహిళా నాయకురాలు


ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దంపతులకు రాఖీ కడుతున్న సోదరి

సర్వీస్ రోడ్డు విస్తరణకు చర్యలు


ఎమ్మెల్యేను కలిసిన కాలనీవాసులు

మన్సూరాబాద్: నూతనంగా ఏర్పడిన సింధూర్ ఎన్‌క్లేవ్ వాసుల సమస్యలను పరిష్కరించి కాలనీ ముందున్న సర్వీస్‌రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకుంటానని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్పష్టంచేశారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు శనివారం ఆయన పర్యటించగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్ తరలను దృష్టిలో పెట్టుకుని నిర్దిష్ట ప్రణాళికలతో నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయిస్తానన్నారు. సమీప కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విఠల్ రెడ్డి, మల్లారెడ్డి, జగదీష్‌యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, బాలరాజుగౌడ్, అనంతరాములు, విజయ సారథి, ఉమామహేశ్వర్‌రెడ్డి, కేఎంరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

'వంతు' లఘు చిత్రానికి మూడు అవార్డులు

నాగోలు: తెలుగు సినీ రంగంలో వినూత్న ప్రయోగాలు చేస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విలక్షణ దర్శకుడు నాగోలుకు చెందిన డాక్టర్ పీసీ ఆదిత్య వంతు అనే లఘు చిత్రంలో ఆయన చేసిన నటన గుర్తించి డెహ్రాడూన్ అంతర్జాతీయ చలన చిత్ర పురస్కారాలలో భాగంగ ఉత్తమ నటుడిగా ఆదిత్యను ఎంపిక చేసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ రావుల మోహన్ రెడ్డిని ఉత్తమ దర్శకుడిగా, రాజేంద్ర బండారిని ఉత్తమ ఎడిటర్‌గా ఎంపిక చేశారు. డెహ్రాడూన్ అంతర్జాతీయ సినీవేదికపై ఒకే చిత్రానికి మూడు అవార్డులు రావడం అరుదైన ఘటనని అది మన తెలుగు వారికి దక్కడం మరింత గర్వకారణం అని ఆదిత్య ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కంకర తేలిన రోడ్డు.. రాకపోకలకు ఇబ్బందులు


వర్షానికి రోడ్డు కొట్టుకుపోవడంతో కంకర తేలిన రోడ్డు

నాగోలు: నాగోలు డివిజన్ పరిధిలోని జైపురికాలనీ చౌరస్తా నుంచి కల్యాణ లక్ష్మి గార్డెన్ వరకు గతంలో జలమండలి అధికారులు వరద నీటి పైప్‌లైన్ కోసం రోడ్డు తవ్వారు. పనులు పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో మరమ్మతు చేయకుండా మట్టి పోసి వదిలేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై ఉన్న మట్టి మొత్తం కొట్టుకుపోవడంతో కంకర తేలడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డుకు మరమ్మతు చేయాలని జైపురికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్యామల యాదగిరి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికే రోడ్డుపై నడవలేని దుస్థితి ఉందని భారీ వర్షం కురిస్తే ఉన్న రోడ్డు మొత్తం ధ్వంసమవుతుందని వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

ముగిసిన పవిత్రోత్సవాలు


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకాశీతి (81 కలశములతో) ఉత్సవ మూర్తులకు స్నపనం, అభిషేకం, చతుస్థానార్చన, నిత్యహవనముల, నూతన ధ్వజస్తంభ ప్రతిష్టామహోత్సముల మహా పూర్ణహుతి, కుంభప్రోక్షణ నిర్వహించారు. మహాలక్ష్మీ అమ్మవారికి సువర్ణరథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ సురేష్‌కుమార్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి గంపా జగన్, కోశాధికారి అయిత అంజయ్యగుప్తా, గౌరిశెట్టి అరుణ్‌కుమార్, ఉమాపతి, మాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

'మెరుగుపడని ఆదివాసీల జీవితాలు'

మీర్‌పేట: స్వాతంత్య్రం వచ్చి 70 ఏళ్లు అవుతున్నా ఆదివాసీల జీవితాలు మెరుగుపడలేదని సీపీఐ బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. హక్కుల సాధనకు గిరిజనులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ గిరిజన దినోత్సవం సందర్భంగా శనివారం లెనిన్‌నగర్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తండాల్లో నేటికీ తాగు నీటి సౌకర్యం లేదని, ఆర్టీసీ బస్సులను ఎరగవని పేర్కొన్నారు. పాఠశాలలు లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా.. వారి అభివృద్ధికి తోడ్పాటు అందించలేదని ఆరోపించారు. గిరిజనుల్లో ఐకమత్యం లేకపోవడమే వారి వెనుకబాటుకు కారణమని, సమష్టిగా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సమైక్య కార్యదర్శి అంజయ్య నాయక్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి శత్రు నాయక్, రైతు సంఘం కార్యదర్శి అంజయ్య, మండల మహిళా కార్యదర్శి యాదమ్మ యాదవ్, దత్తునాయక్, శ్రీనునాయక్, జిల్లెలగూడ శాఖ కార్యదర్శి పాండునాయక్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ సౌభాగ్యపురం కాలనిలో వేంకటేశ్వర స్వామి దేవాలయంలో రాజగోపురం పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన వేద పండితులు శనివారం విశేషాన్ని వివరించి సబితా ఇంద్రారెడ్డిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మురుకుంట్ల అరవింద్, నగేష్, రాంనర్సింహా గౌడ్, శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, ఇంటూరి అంకి రెడ్డి, నైలకొండ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. 09డిఎస్ఎన్102: పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

శుభాకాంక్షలు



నాగోలు: నాగోలు పోలీస్ స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా మక్బూల్ జానీ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. శనివారం కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ షరీష్, నాయకులు జాంగీర్, బాబాగౌడ్, రామ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, రఫీ, సయ్యద్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కంచన్‌బాగ్ ఇన్‌స్పెక్టర్‌కు సత్కారం

సంతోష్‌నగర్: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు కంచన్‌బాగ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కే సత్యనారాయణకు సీపీ సి.వి.ఆనంద్ శనివారం మెమోంటో, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఇదే స్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే ఎస్సైలు, సిబ్బంది ఇన్‌స్పెక్టర్‌కు అభినందనలు తెలిపారు.

ఆదివాసీలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలి



గిరిజన హక్కుల దినోత్సవంలో పాల్గొన్న గోపీ నాయక్

దిల్‌సుఖ్‌నగర్: ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీల, గిరిజన తెగల హక్కుల పరిరక్షణ కోసం, ఆదివాసీలు ఎదుర్కొంటున్న విద్యా, వైద్యం, ఉపాది, మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపీనాయక్ కోరారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం ఆర్‌కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపీనాయక్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో ఆదివాసీ గిరిజనులకు కల్పించిన హక్కులు చట్టాలు గతంలో ఎనడు లేని విధంగా ప్రమాదంలో పడుతున్న నేపథ్యంలో వాటిని పరిరక్షించుకోవాలన్నారు. ఎన్టీఆర్‌నగర్‌లో ఉన్న బంజారాకాలనీలోని లంబడీ గిరిజనులకు ఇళ్ల స్థలలు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ స్థలం ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అవ్యజానాయక్, మోహన్ నాయక్, నందు నాయక్, బాధ్య నాయక్, ఘమ్మ, దల్య నాయక్, రవి నాయక్, రవి, తేజ నాయక్, హిభి నాయక్ పాల్గొన్నారు.

పండగకు పయనం.. కిక్కిరిసిన జనం


ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డులో బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు


బస్సు ఎక్కేందుకు పోటీ పడుతున్న దృశ్యం

మన్సూరాబాద్: పండుగ వేళ సొంతూళ్లకు బయలుదేరడంతో ఎల్‌బీనగర్ రింగ్‌రోడ్డు ప్రయాణికులతో కిటకిటలాడింది. బస్సుల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొంది. రాఖీ పండుగ నేపథ్యంలో నగరవాసులు సమీప గ్రామాలకు వెళ్లడంతో శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బస్టాపులు, ప్రధాన రహదారులపై ప్రయాణికులు కిక్కిరిశారు.ఎలాంటి వసతులు లేకపోవడంతో ఎండలోనే సామగ్రితో రోడ్డుపై నిలబడాల్సి వచ్చింది. టాయిలెట్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు అధికారుల తీరుపై మండిపడ్డారు.

కూలుతున్న నాలాలు.. ప్రమాదపుటంచున ప్రజలు

కొత్తపేటలో కూలిన నాలాతో ఇబ్బందులు

- 15 రోజులైన కానరాని మరమ్మతు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు


బృందావన్ కాలనీలో కూలిపోయిన నాలా

నాగోలు: నగరంలో కురిసిన భారీ వర్షంతో కొత్తపేట డివిజన్ బృందావన్ కాలనీలో వరద నీరు వెళ్లే నాలా స్లాబ్ కూలిపోయింది. దీంతో అక్కడి నివాసితులు ఇళ్లలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్య పరిష్కరించాలని జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొత్తపేట డివిజన్ బృందావన్ కాలనీ రోడ్ నెంబర్ 1లో నివాసముంటున్న తులసీరామ్ నివాసం ముందు ఉన్న నాలా స్లాబ్ గత 15 రోజులు క్రితం కూలిపోయింది.అదృష్టవశాత్తు ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో ప్రమాదం జరగలేదు. స్లాబ్ కూలిన సమయంలో ఎవరైనా అక్కడ ఉంటే నాలాలో కొట్టుకుపోయే ప్రమాదం ఉండేది. నాలాపై ఉన్న ర్యాంపు పూర్తిగా కూలిపోవడంతో తులసీరామ్ కుటుంబ సభ్యులు ఇంట్లోకి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. గత 15 రోజులుగా నిర్మాణం పనులు చేపట్టకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు బయటనే ఉంటున్నారు. గృహప్రవేశం చేసిన మూడు నెలలకే ఈ సంఘటన జరిగింది. నాలాపై ర్యాంపు కూలిపోయిన విషయం స్థానిక కార్పొరేటర్, అధికారులకు సమాచారం ఇవ్వగా వారు పరిశీలించి కొద్ది రోజులకు పనులు ప్రారంభించారు.

నాణ్యత లోపం..

అయితే.. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అసంపూర్తిగా చేపడుతున్నడంతో మళ్లీ నాలాపై ర్యాంపు కూలిపోయే ప్రమాదం ఉందని ఇంటి యజమాని ఆందోళన చెందుతున్నాడు. నాలాపై నిర్మించిన స్లాబ్‌కు స్టీల్ (ఇనుప సువ్వలు) వాడకపోవడంతో అది పూర్తిగా కూలిపోయింది. ఇంజినీరింగ్ విభాగం అధికారులు అసంపూర్తిగా నిర్మాణం పనులు చేపడుతుండడంతో పనులు పూర్తయిన అనంతరం ఇంట్లోకి వెళ్లడానికి కూడా భయంగా ఉందని కుటుంబ సభ్యులు భయాందోళనకు గురవుతున్నారు. నిర్మాణ పనులో నాణ్యత పాటించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తే ఎలా నిర్మించాలో మాకు తెలుసని నీ సలహాలు అవసరం లేదంటూ దురుసుగా మాట్లాడుతున్నాడని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్లాబ్ కూలిపెను ప్రమాదం తప్పితే ఆ స్థానంలో పటిష్ట నిర్మాణం జరపాల్సిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు మొక్కుబడిగా పనులు చేపట్టి చేతులు దులుపుకునే విధంగా వ్యవహరించడం పలు విమర్శలకు దారి తీస్తోంది. స్లాబ్ కోసం నిర్మించే గోడ నిర్మాణం విస్తీర్ణం తగ్గించడంతో మళ్లీ కూలిపోయే ప్రమాదం ఉందని నిర్మాణం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పటిష్టంగా నిర్మించే విధంగా చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.